నలిమణులవలె మీశరీరసౌందర్యమును కాపాడుకొనుడు!

మాయా బానర్జీ

"నేను లక్స్ టాయిలెట్ సబ్బువాడుదును కనుక, నా చర్మమును నిర్మలంగాను, మృదువుగాను వుంచుకొనుటకు కష్టపడను." అని మాయా బెనర్జి అంటుంది. సుగంధ మిళితమైన ఈ సబ్బుయొక్క దురుకుయైన నురుగు, చర్మేంద్రియములను దుమ్ము, దూళిలేకుండా శుభ్రపరచి చర్మమును నిర్మలంగా, మృదువుగా, అందంగా యుంచును.

లక్సు టాయిలెట్ సబ్బు

LTD. 124-111-40 TL LEVER BROTHERS (INDIA) LIMITED

మీకు తెలుసునా?

టర్కిస్తానులో, ఒకజత పాదరక్షలకు, మారకంగా, ఒక పురుషుడికి...ఒక భార్య లభిస్తుంది.

ఇండియాలో మనం పాదరక్షలకు అంత విలువ యివ్వకపోయినప్పటికి, కొన్ని మారుమూల ప్రదేశాలలో పాదరక్షలు వేసుకొన్నవారిని మిక్కిలి ధనవంతులుగా పరిగణిస్తారు.

ఇండియాలో సామాన్య ప్రజానీకమంతా పాదరక్షలు కలిగివుండే రోజుకొరకు నిరీక్షిస్తున్నాము.

ఆ వుద్దేశంతో, అందరికి అందుబాటులో వుండే ఖరీదుకు, హెచ్చుగా, నాణ్యమైన పాదరక్షలు తయారుచేయటానికి విశ్రమ విరామం లేకుండా పనిచేస్తున్నాము.

బాటా

Bata

హిందూ దేశపు ఖ్యాతిగన్న పాదరక్షలు.

ఒంగోలు పశువుల సంత సంఘము

పై సంఘముయొక్క సాధారణ సభ (జనరల్‌బాడి) సమావేశము ది 7-1-45 సాయంత్రం 5.30 గంటలకు ఒంగోలు పశువుల వైద్యశాల ఆవరణములో జరుగును. మెంబర్లు యావన్మంది దా హాజరగుదు.

మల్లాది శానేశ్వరరావు, జి. యం. వి. సి. కార్యదర్శి

ధారాగోపాలశాస్త్రి, అధ్యక్షుడు.

అంశములు:-1. 1945 సంవత్సర కార్యనిర్వాహకవర్గ సభ్యుల యెన్నిక. 2. ఇతరవిషయములు.

NEELAMBAR KESHABLAL RASIKLAL BISHAYEE & Co.

నీలాంబర్ కేశవలాల్ రసిక్‌లాల్ బిషాయి అండ్ కో.,

225, హారిసన్ రోడ్, కలకత్తా.

సిల్కు ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి బట్టలు, బొదామి రుమాళ్లు, ఓణీలు వగైరాల మాన్యుఫాక్చరర్లు.

మద్రాసుబ్రాంచు: రాజేంద్రలాల్ బిషాయి,

నెం. 8, గోడౌన్ వీధి, జి. టి., మదరాసు.

225, Harrison Rd. Calcutta.

Branch:- RAJENDRALAL BISHAYEE 8, Godown Sreet, Madras.

పొట్లకాయ

కథ

రచన: రవీంద్రనాథ మైత్ర

అనువాదం: చక్రపాణి

మస్టీ శాకురాణి హఠాత్తుగా ఒకరు పక్కర్మ చేసి కూర్చున్నది.

పొరుగింటి వదనఘోషు మేకపిల్లను పచ్చికబండతో బాదింది. ఆ దెబ్బతో అది మళ్లీ వదనఘోషు ఇంటికి పోలేదు. శాకురాణి ఇంటివెనక గోతిదాకా ఈడ్చుకుంటూపోయి అక్కడ 'మే' అని అరిచి చచ్చింది ఇక ఆ ఊళ్లో ఈవిషయమై ఆంక్షేళన బయలుదేరింది.

మస్టీ శాకురాణి ఇంటిముందు పంచలో చాప పరిచి జపమాల తీసుకు కూర్చున్నదో లేదో వదనఘోషు తనకు అనుకూలురైన ఇద్దరు పొరుగువాళ్లను వెంటపెట్టుకుని ఆమె ఇంటిమీదికి వచ్చి మేకపిల్లసంగతి ఎత్తగానే ఆమె కేలగింజలాగా ఎగిరిపడింది: "చంపాను! మంచిపని చేశాను! గింజలు తింటుంది, అరటికాయలు తింటుంది, నేనేమీ అనలేదు. కాని నాపొట్లపాదు—రోజూ వచ్చి ఆకుచెయ్యకుండానే తినిపోతుందా? దానికంతే కావాలి!"

వదనఘోషు పంచాయితీలో శాకురాణీ మీద శిక్షార్హుచేస్తానని బెదిరించి తన అనుచరులను వెంటపెట్టుకుని వెళ్లాడు. మస్టీ శాకురాణి జపమాల అవతలపెట్టి పొట్లపందిరి క్రిందికి వచ్చి పొట్లపాదును మళ్లీ ఒక్కమారు చూసి, మేకకరిచినచోట్ల పేడతెచ్చి మెత్తపెట్టింది. ఆతర్వాత చచ్చిపోయిన మేకపిల్ల నుద్దేశించి మళ్లీ సరికొత్తగా శాపనార్థాలు పెట్టింది.

* * *

శాకురాణి చెప్పింది నిజమే. ఆమె ఇంటిముంగిలిలోకి ఆ ఊళ్లో ఉన్న చక్కెప్పాడ జీవాలన్నీ నిరభ్యంతరంగా వచ్చేవి. కొంచెం సందుచిక్కితే ఆమె ఇంట్లోనూరబడి ధాన్యమూ, మధ్యాహ్నానికి అట్టిపెట్టుకున్న అన్నమూ, కూరగాయలూకూడా తినిపోయేవి. కాని శాకురాణికి ఎప్పుడూ కోపం రాలేదు. కాని ఈ పొట్లపాదు! దాని పందిరికిందికి మేకపిల్లగానీ, బర్రెదూడగానీ ఏదీ రాకూడదు; వస్తే, శాకురాణీకర్రతీసుకుని దానిమీదికి పరిగెత్తేది. ఒకవేళ అది చిక్కకపోతే దానియజమాన్లిని నైనాలు రాకగా తిట్టేది. ఆవాళ చక్రవర్తిగారి ఆవుమాడ పొటపాదుని రెండాకులు కొరికింది. శాకురాణీ దాని వెంటబడి చక్రవర్తిగారి ఇంటిదాకా తరుముకొచ్చింది. ఏనా అనరాధి చిక్కకపోవటంచేత చక్రవర్తిగారి భార్యను అరగంటసేపు సాధించి, చెమటలు కారుతూ ఇంటికి తిరిగివచ్చి మంచం ఎక్కింది. ఆవాళ బ్రాహ్మణ విధవ మధ్యాహ్నం అన్నంకూడా తినలేదు.

ఆపొట్లపాదుమీద శాకురాణికి ఇంతప్రీతి ఉంటానికి ఒకకారణం ఉంది.

రెండు సంవత్సరాల క్రిందటిసంగతి. ఒకనాడు మస్టీ శాకురాణి శుద్ధులమనమడు నితాయీ, పల్లెగూడెం చుట్టిరస్తూ, దోవలో వస్తుగారి అబ్బాయి, నితాయీమిత్రుడు అయిన శ్రీ చరణుడు నూనెలో వేపిన పచ్చి మిరపకాయలూ, పొట్లకాయయిసుగు వేసి పని అన్నంతింటున్నాడు. అది చూసేవరకు దానిమీద నితాయీమనసు పోయింది. వాడు శ్రీ చరణుడివంక చూస్తూ అక్కడే నిలబడ్డాడు. శ్రీ చరణుడు నితాయీని చూసి చేతులో సుద్ద మూడుసి నేలమీద పారవేస్తూ-"నువ్వు దిష్టి పెడుతున్నావుకాదూ, నితాయీ!" అన్నాడు.

నితాయికి చాలా కష్టమేసింది. "మా అన్నవ్వకు పొట్లకాయ ఇగురు వండటం చాతకాదేం?" అని అక్కడినించి వచ్చేశాడు.

ఇంటికి రాగానే నితాయీ- "నాకు పొట్లకాయ ఇగురేసి అన్నంపెట్టు, అవ్వా!" అన్నాడు శాకురాణితో.

అప్పటికి రుచాసుప్రొద్దెక్కింది. మస్టీ శాకురాణి పొట్లకాయలకోసం వాళ్లపీధి అంతా తిరిగి ఉత్తచేతులతో తిరిగివచ్చింది. నితాయీ అప్పుడు స్నానం చేయటానికి నెరువుకు వెళ్లాడు. వాడు వస్తూనే "నాకు ఆకలేస్తోంది. అన్నంపెట్టూ!" అంటూ పీట మీద కూచున్నాడు. అన్నంపళ్లెం వచ్చిన మీదట చూసే దాంట్లో పొట్లకాయ ఇగురులేదు. వాడు అప్పుడు ఏడ్చి గోలచేసి, పళ్లెం అవతల పారేసిలేచాడు. శాకురాణీ వాడి నెయ్యిపట్టుకుని బతిమాలింది: "ఇంకా పొట్లకాయలు రావటంలేదు, నాయనా! ఈపేట అంతా వెతికివచ్చాను."

"అయితే శ్రీ చరణుడు ఎట్లా తింటున్నాడూ?" అన్నాడు నితాయీ.

శాకురాణికి ఆసంగతి తెలుసు—"దస్తుగారు కోర్టుపట్టణానికి వస్తూబస్తీలో తెచ్చారు" అన్నది. "అయితే నాకుకూడా అక్కడినించే తీసుకురా!" అని నితాయీ నెయ్యి కడుక్కోటం మొదలుపెట్టాడు. శాకురాణీ నితాయీని ఎన్నోవిధాల లాలించి, బెల్లించి ఆపూటకు బెల్లంపెట్టి వాకికి అన్నంతినిపించింది. ఆసాయంకాలమే ఆమె గణేసుడినే పల్లె అబ్బాయి చేతికి నూరు జంధ్యాలు ఇచ్చి, బస్తీకి పోయి ఇంతలో అమ్మిపొట్లకాయలు తెచ్చిపెట్టమని బలవంతం చేసింది. గణేసుడు అణాపైసలు తీసుకుని బస్తీకి వెళ్లాడు.

మర్నాడు సాయంకాలం గణేసుడు జంధ్యాలు అమ్మి పెద్దపొట్లకాయ తెచ్చాడు. ఆరాత్రి అన్నంతింటూ నితాయీ-"ఇది ఇగురేసే! వేపుడు చేయలేదేం అమ్మమ్మా?" అన్నాడు.

"ఇంకా చెట్లు పెద్దవి కాలేదు నాయనా! నిరుటి చెట్లని. వచ్చేసంవత్సరం మన ఇంట్లోనే వేసి, నీకు వండిపెడతాను, తెలిసిందా?" అన్నది శాకురాణి.

నితాయీ ఊబ్బిపోయి అన్నంతిన్నాడు.

మరుసంవత్సరం తను స్వయంగా గుంజలు పాతి పందిరివేసి, మాదురకాల పొట్లవిత్తులు నాటింది. మొక్కలు మొలిచినై. మూడుతీగలూ పందిరిగుంజలు ఆధారంచేసుకుని పైకి ఎక్కినై. ఈసమయంలో నితాయీ పెత్తల్లిముగుడు రైతుల్ని నూర్చటం కోసం ప్రక్కఊరు వచ్చి శాకురాణిని చూసిపోదామని ఈ ఊరు వచ్చాడు. నితాయి అప్పుడు మామికి నెట్టుక్రింద కాళ్లు బారచాపి కూచుని, ఊరిమీదికి పోయి తెచ్చుకున్న వడపప్పు ప్రసాదం తింటున్నాడు. తన పద్రకునివంశప్రదీపకుడు ఈస్థితిలో ఉండటం చూసి పెత్తండ్రి రోహిణీబాబు నితాయిని గురించి శాకురాణిని అడిగి, వాడికింకా అక్షరాలే రాలేదని తెలుసుకున్నాడు. అతనికి ఈదరిద్రబాలకునిమీద జాలి కలిగింది. కలకత్తా తీసుకుపోయి చదివిద్దా మని సంకల్పించుకుని శాకురాణిని అడిగాడు. శాకురాణికి ముందు మతిపోయింది. కాని, తర్వాత మనమడు అధికారి అవుతా డని, ఈ ప్రస్తావనకు వొప్పుకుంది.

నితాయీ కలకత్తా వెళ్లాడు. ఆ సంవత్సరం పొట్లపాదు పచ్చటి ఆకులు వేసి తెల్లటిపూలు పూసింది. అది చూసి శాకురాణీ కళ్లల్లో నీరు తిరిగి—"త్రాష్ట్రపుమొక్కలు చావనన్నా చావలేదు!" అని తిట్టింది. కాని ఆవిధవబ్రాహ్మణకన్య శాపంతగిలికూడా మొక్కలు చావలేదు. పైగా విరగకాచినై! ఆతర్వాత ఒకనాడు శాకురాణీ ఆకాయలన్నీ కోసి ఊరిమీద పంచిపెట్టి ఆపాదులు నరికి వేసి ముసుగుతన్ని పండుకుంది.

చలుకుకు అడ్డువస్తుందని రోహిణీబాబు క్రిందటి సంవత్సరం నితాయీని ఇంటికి పంపలేదు— వచ్చేపుష్యమాసంలో క్రిస్‌మస్ సెలవుకు పంపుతా నని శాకురాణికి వ్రాశాడు.

ఈవార్త తెలియగానే మస్టీ శాకురాణీ మళ్లీ గడ్డపార తీసుకుని పాదుచేసి, ఊళ్లోకి పోయి పొట్లగింజలు తెచ్చినాటి మళ్లీ పందిరివేసింది. నిరుటిమాదిరిగానే పన్నూ, మనీ పోసి దిష్టిపిడతకూడా ఒకసుంజకు తగిలించి ఆమొక్కను కనిపెట్టుకుని కూర్చోవటం మొదలుపెట్టింది. ఇదివరకు సాయంత్రంపూట ఆమె ఊరుచుట్టి రావటానికి పోయేది. కాని ఈపాదు పెట్టినప్పటినించీ సందిరికిందనే చాపవేసుకుని కూచుని, జపధ్యాలు పడుకుకూ కాలం వెళ్లబుచ్చేది. ఇలా కావలి కాస్తున్న సమయంలోనే వదనఘోషు మేకపిల్ల వెనకగా వచ్చి రెండు ఆకులు కొరికి శాకురాణిచేతులో పంచత్వం పొందింది.

శాకురాణి వదనఘోషుమీద కేకలు వేసి అవతలకు పంపిందే కాని ఆనాడంతా ఆమేకపిల్ల అరుపు ఆమెచెవిలో గింగురుమంటూనే ఉంది. ఇక ఆమె ఉండలేక చీకటిపడుతూ ఉండగా శ్రీరామ్ మోదీ దుకాణానికి వెళ్లి రెండు బిందెలు తాకట్టుపెట్టి మూడు రూపాయలు తెచ్చి వదనఘోషుకాడుకు చేసులో పెట్టి మేకను చంపిన పశ్చాత్తాపం నించి విముక్తిచెందింది. ఇకముందు ఆ మేకపిల్లవచ్చి, తన్ను ఇబ్బందిపెట్టవనే సంతోషం ఒకమూల లేకపోలేదు.

ఆరుకు నిరుటిమాదిరిగానే పొట్లతీగ తెల్లటిపూలు పూసింది; కాయలుకూడా కాచింది. నితాయీ వస్తేముందు ఏకాయ కోయాలో దానికి సున్నపుచుక్క పెట్టి గుర్తుకూడా పెట్టుకున్నది.

సంవత్సరంనర అయినాక నితాయీ ఇంటికి వచ్చాడు.

అన్నంయిందు కూచుని పళ్లెంలో ఒక మూల ఉన్న పొట్లకాయ వేపుడువేపు చేలు చూపుతూ-"ఇదెందుకు వండావు, అవ్వా?" అన్నాడు.

శాకురాణి పరమ ఉత్సాహంతో నవ్వుతూ— "నీ పొట్లకాయ వేపుడురా! మన చెట్టునన—" అన్నది

నితాయి మగ్గనే అడ్డుకూ—"తీసెయ్యి! ఈపిచ్చిమాట లన్నీ నేను కలకత్తాలో తినను. రెండుపూటలూ ఊరలగడ్డవేపుడూ - కాబేజ్-"హఠాత్తుగా మస్టీ శాకురాణి లేచిపోవడం చూసి నితాయీ ఆగాడు. ఆ లిస్టు అంతా పూర్తిగా వినిపించలేదు.

భోంచేసి చేయి కడుక్కోటానికి నితాయి బయటికి వచ్చాడు. శాకురాణీ అప్పుడు కత్తిపీట తీసుకుని పొట్లపాదు నరుకుతున్నది. నితాయి జేబులోనించి జపాను నిల్కు జేబురుమాలు తీసి మూతి తుడుచుకుంటూ—

"ఏమిటి నువ్వు చేసేది అవ్వా!" అన్నాడు బిగ్గరగా.

శాకురాణి తిరిగిచూడకుండానే నగుతూ—"జంధ్యాటంరా! ఇదంతా; జంధ్యాటం! ఇల్లంతా కమ్ముకున్నది!" అన్నది.

"అందుకని మిట్టమధ్యాహ్నంపూట తెల్లవాకిలి బానచేస్తువా!" అని నితాయీ పగలబడి నవ్వాడు.

మస్టీ శాకురాణీ ఇప్పుడుకూడా తిరిగి చూడలేదు

మన భారత దేశము

ప్రకృతిశోభ -

ప్రాచీన నాగరికత

శ్రీ వి. యస్.

మన మాతృభూమిలోనంతటినీ వక్కమారు దర్శనం చేయిద్దాం. సునం ఎక్కణుంచి ఎటు పోదాం మ. టారా? భరతఖండానికి స్వర్గఖండ మనదగిన ఉత్తరాన్నుంచి బయలుదేరాం, దక్షిణాభిముఖంగా మనం పోయేది. అదిగో మనకు సూటిగా ఆకుపచ్చనిరంగులో ప్రధానంగా కనుపడుతూఉండే అదంతా హిమాలయపర్వతారణ్యసీమ. ఆహా! ఎంతటికను విందు గొల్పుతున్న దీ ఖండము. ఇది మన భరతమాతయొక్క మరకతమణిఖచిత మైన మకుటము. "తరమే బ్రహ్మకపైన నీనగ మహాత్వం బెన్న లేనియ్యెడ, గల చోద్యంబుల" అని మనకవితాపితామహులు వర్ణించిన ఈ పుణ్యభూములకు వక్కమారు నమస్కరించండి.

ఇదంతా సింధు గంగా బ్రహ్మపుత్రలు పారుతూవున్న మైదానపు ప్రదేశాలు. ఆ తలతలమెరిసేవన్నీ ఆనదులూ వాటి పుపనదులూనూ. ఇది రెండో ప్రాకృతికవిభాగం. ఇదీ వెనక్కు పోయింది. అదిగో మన ఆంధ్రమాతకు సెలవైన దక్కనుపీఠభూమి దృష్టిగోచర మవుతూవుంది. అదిగో పూర్వాపర సముద్రాలవర కింగుమింగుగా వ్యాపించి యున్న నల్లగా పచ్చగా కనుపడే ఆప్రాంతమంతా వింధ్యారణ్యసీను.

ఇది మన దక్కనుపీఠభూమికి ఉత్తరసరిహద్దు. దక్షిణాపథమని మనపూర్వులంటూ వుండేవారు. చరిత్రప్రసిద్ధులైన రామలక్ష్మణులు సంచరించిన దండకారణ్య మిదే. ఇది మూడో ప్రాకృతికసీమ. భరతవర్షంలో దక్షిణ సముద్రతీరంవరకూ వ్యాపించివుంది ఈదక్షిణాపథపీఠభూమి. ఇటు తూర్పు దిక్కున చూడండి. వెనుక మీకు సింహావలోకనంగా చూపించానే సమగ్రాంధ్రదేశం ఇదిగో ఇదే. ఇక మనవిమానంవడి పూర్తిగా తగ్గిస్తా. ఎందు కంటారా? మీకు మన దేశాన్ని కొంచెం నెమ్మదిగా చూపించి వివరించి చెప్తాను? తూర్పుసముద్రతీరం వెంట సుమారు నాలుగువందల మైళ్ల పొడుగున వ్యాపించివున్న మన ఈసమగ్రాంధ్రదేశంపైశాల్యం లక్షచదరపుమైళ్లు. ఇంగ్లండూ, స్కాట్లండూ కలిసిన గ్రేటుబ్రిటనుకంటే చాలా పెద్దది. యూరోపులోని అనేక స్వతంత్రరాజ్యాలకంటే ఎంతో పెద్దది ఈ నాటిమన ప్రభుత్వంవారు పరిపాలన సౌకర్యంకొరకు నిర్మించుకొన్న భరతవర్షములోని అనేక ప్రాంతాలకంటే పెద్దది మన మహాంధ్రదేశం. మన దేశాన్నే చెప్పాలి మద్రాసు, బొంబయి, యూ. ప. లతరువాత. దేశం అంటే ఏమిటో, అసలు ప్రజాసత్తాకరాజ్య మంటే ఏమిటో బొత్తిగా తెలియని అజ్ఞానపు రోజుల్లో వెనుక వ్రాసినలాను ఖండఖండాలుగా విభక్త మైపోయింది సమగ్రాంధ్రం. అవును మీ రనేది నిజమే. దేశవాసులకు రవంతే జ్ఞానోదయ మైన ఈరోజుల్లోకూడా ఇంకా జరుగుతూనే వుంది ఈ విభాగీకరణం. మనదురదృష్ట మేమిటో ఎంత ప్రయత్నించినా మనకోరికలు నెరవేరకపోవడమూ, నామకార్థంగా చేసిన అన్యప్రాంతీయప్రజుయత్నాలు ఇట్టే నెరవేరడమూను. ఇటీవలనే కదూ! మన మందిరం చూస్తూ ఉండగానే, మనదేశనాయకులందరూ మిన్నూ మన్నూ ఏకమయ్యేలాను బ్రహ్మాండమైన ప్రయత్నాలు అనేకవిధాలుగా చేసివుండినప్పటికి ఆగకుండా మన ఆంధ్రమాతకు శిరోభూషణ మనదగిన, ప్రాకృతికశోభా పరిపూర్ణమైన మహేంద్రపర్వతారణ్యభూములు గల విశాలప్రాంతం ఒడ్రదేశంలో గలిసిపోయింది. మన రాయలసీమసోదరులు- భగవంతుడు పిలిచి వివేకం ప్రసాదించుగాక—తమ కోఖండం వేరే గొట్టించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మన అదృష్టఫలమా లేక ఇష్టమైనదాన్ని నూరడ్డంకులున్నా నెరవేర్చుకొంటూ, అయిష్టమైదానికి నూరడ్డంకుల గల్పించి నెరవేరకుండా చేయగల వర్తమానకాలపు ప్రభుత్వరాజనీతి పరిణామమా! అస్తు.

"ఆపన్‌కే భూటు భాఈ,
హంసర్ ఏరంగ్ లా ఈ"

అనే ఒక హిందీకవివాక్యం అక్షరశః నిజ మవుతూవుంది. మన కీరంగను కల్పించింది మనలోమనం తగువులాడుకోవటమే.

ఆంగ్లేయులిక్కడ నెలకొనని రోజుల్లో మనదేశాని కంటుకొనివున్న సముద్రతీరమంతా-మూడు విభాగాలుగా విభక్తమైవుండేది. ఈకాలంలోని డివిజనులూ, సర్కిళ్లూ లాను-ఉత్తరాన మహానదీముఖద్వారం మొదలుకొని విశాఖపట్నంవరకూ కళింగపట్నపు రేవుతీరమనీ, విశాఖపట్నం మొదలు నుంటూరు జిల్లా దక్షిణభాగంవరకూ గోలకొండరేవు తీరమనీ, దానికి దక్షిణంగా సింహళంవరకూపోయిన సముద్రతటమంతా చోళరాజుల ప్రభుత్వంలో వుండడంచేత చోళమండల తీరమనీ పిలవబడుతూవుండేది. ఆంగ్లేయుగ మనంలేరువాత ప్రభువులు దొరలు యావన్తుతీరానీ, చోళమండలంక్రిందనే పరిగణించి కోరు తిరక్క చోళమండలాన్ని కోరమండలం అంటూ వచ్చారు. అదే ఈనాటి కోరమాండల్ కోస్టు.

The MOTORIST

and his Watch!

మోటారిస్టు అతని గడియారము

మామూలుగా నిత్యవామిలకు పనికివచ్చే గడియారం డ్రైవింగు, సవారి, గల్పుఆట మొదలైన ప్రత్యేక సందర్భాలలోగూడ పనికి వస్తుంది. నిజానికి వెస్టు ఎండ్ గడియారాలన్నీ దృఢమైన నిర్మాణము అందమయిన వినియోగవల్ల చూపులకు బాగా వుండడమేకాకుండ 'నమ్మకంగా' అన్ని పరిస్థితుల్లోను నిర్దుష్టంగా పనిచేయును.

న్యూ కాలిబర్ "డి. 2"

18 - కార్టు సాలిడ్ గోల్డు రు. 200/-

రవాణా యిబ్బందులవల్ల, ప్రకటించిన రకములన్నియు సప్లయిచెయ్య సాధ్యపడక పోవచ్చును. మావద్ద సరఫరాయిచేయుటకు ఆర్డరులను సరఫరాచేయుటకు సర్వశక్తుల వినియోగించెదము. పేపరు కంట్రోలువల్ల కేటలాగు పంపలేనందుకు చింతిల్లుచున్నాము.

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి & కలకత్తా.

WEST END WATCH CO.

BOMBAY CALCUTTA

ముఖలావణ్యము రావనము ఎందులకు కలిగియుండకూడదు?

నిత్యము రాత్రిళ్లు క్రమముగా రెండు బైల్ బీన్సు సేవించు విధానము ఆచరణ యందుంచిన మీరు సంపూర్ణారోగ్యము కలిగి లేతప్రాయము నందుండు పటుత్వము, ముఖలావణ్యము పొందవచ్చును. బైల్ బీన్సు వనస్పతి సంబంధమైనవి. ఇవి జీర్ణశక్తిని సవరించును. రక్తమును పరిశుభ్రపఱచును. మలిన పదార్థమును విసర్జించును.

ఆరోగ్యము, అందము, నాజూకుదనము, యౌవనము చేకూర్చును

బైల్ బీన్సు మీకు లేతప్రాయము ప్రసాదించును.

క్రొత్తస్టాకులు వచ్చినవి.

లోకల్ ఏజంట్లు: దాదా అండ్ కో, పి. టి., మద్రాసు.

BILE BEANS

ఒక సాధుపుంగవునిగా అతడు తరతరాలుగా స్మరింపబడుటలేదు.

అతడు పుంభావమైన దైవభక్తిగా స్మరింపబడుటలేదు.

అతడు కేవలము ఒక సామాన్య రైతు.

భగవంతునియందు అపార్థమైన ప్రేమగలవాడు.

మాలి

ఇదివరకెన్నడు తయారుచేయబడని అపూర్వమైన భక్తిరసమయ చిత్రము.

దర్శకుడు: శాంతారాం.

ప్రతి సంఘటనమునకు మీరు మంత్రించినట్లు ముగ్ధులగుదురు. ప్రపంచమునుండి మరియొక లోకమునకు మిమ్ము గొంపోవు అపూర్వ చిత్రరాజము.

★ స్టార్ ★

22-12-44 శుక్రవారం నుండి ప్రారంభము

రోజూ 3 ఆటలు

మ॥ 3-15; సా॥ 6-30; రా॥ 9-30 గం॥లకు.

మొదటినుంచి చివరవరకు తన్మయత కలిగించు చిత్రము.